# గృహోపయోగి ఉపకరణాల బ్రాండ్ గుర్తింపును ఆవిష్కరించిన ఓరియంట్

కృష్ణలంక, మేజర్‌న్యూస్ : సి.కె.బిర్లా గ్రూపులో వైవిధ్యతను కలిగిన భారతీయ వ్యాపార సంస్థ ఓరియంట్ ఎలక్ట్రికల్స్ ఇటీవల తన నూతన బ్రాండు గుర్తింపు ఓరియంట్ ఎలక్ట్రిక్‌ను ఆవిష్కరించిందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓరియంట్ ఎలక్ట్రిక్ తన విస్తృత శ్రేణి ఉత్పత్తుల్ని అందమైన విన్యాసాల్లో ఇందన సామర్థ్యం కలిగిన లైటింగ్ ఉత్పత్తులు, ఫ్యాన్లు, గృహోపయోగి ఉపకరణాలతో బ్రాండ్ గుర్తింపుకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు సిద్ధమైంది. ఒక ఉత్పత్తిగా కంపెనీగా ప్రారంభమై నేడు జీవన శైలి గృహ పరిష్కరణల సదుపాయాల కల్పకునిగా ఓరియంట్ ఎలక్ట్రిక్ రూపుదిద్దుకుంది. ఈ నూతన విస్తరణతో మారుతున్న నూతన తరపు వినియోగదారుల అవసరాల్ని పరిష్కరించే బ్రాండ్‌గా కొనసాగుతుంది. ఈ విస్తరణలతో ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఓరియంట్ ఎలక్ట్రిక్ అందుబాటులోకి రానుందని సి.కె.బిర్లాగ్రూప్ చైర్మన్ సి.కె.బిర్లా ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సరికొత్త ప్రవేశం ద్వారా మా ఇన్ హౌస్ ఉత్పత్తి, ఆర్ అండ్ డి విభాగంలో మరిన్ని మార్పులు చేర్పులు చేసుకోవడం ద్వారా సమర్థవంతమైన ఉత్పత్తుల పరిష్కరణతో పాటు అత్యుత్తమ స్థాయి సామర్థ్యత. స్థిరత్వం, భద్రతల్ని సరళ విధానంలో అందుబాటులోకి తీసుకు వచ్చాము. స్విచ్ స్టార్ట్ పేరిట మేము చేపట్టిన ప్రచార జాగృతి ద్వారా నేటి జీవనశైలికి అనుగుణమైన పరిష్కరణల్ని కోరుకునే నేటి తెలివైన వినియోగదారుని మనసుపై చెరగని ముద్ర వేసే విధంగా ఉంటుందని సి.కె బిర్లా గ్రూప్ సీఈఓ మనోజ్ వర్మ ఈ సందర్భంగా పేర్కొన్నారు.